రాత్రి ఎనిమిది గంటలయిన సంగతి గోడ గడియారం ఎనిమిది మాట్లు అరిచి మరీ చెప్పింది. దానివంక కృతజ్ఞతగా చూసాను. ఇంటికి వెళ్లొచ్చనే పరోక్షసందేశం ఆ గంటల్లో ఉంది. షాపు యజమానురాలు 'గ్రేసీ' ఇంకా డబ్బులు లెక్కచూసుకుంటోంది. కాస్తదూరం నుండి చూస్తే వయసులో ఉన్న స్త్రీలా ఉంటుంది. సమీపానికి వెళితే అసలు నిజం తెలిసిపోతుంది. ఆవిడ నాకంటే రెండేళ్ళు పెద్దది. నాకు యాభైసంవత్సరాలు! నేను వయసు దాచుకోవటానికి ఎలాంటి అవస్థలూ పడనందువల్ల నా మొహం, జుట్టు కూడా నా



# మతిమరుపు

వయస్సుని బాహాటంగా బయట పెట్టేస్తాయి. గ్రేసీ భర్తపేరు గోవింద్. అతను నాకు ఆప్త మిత్రుడు. నా వయసువాడే. గ్రేసీ అతన్ని ప్రేమించి పెళ్లిచేసుకుంది. గోవింద్ ఆమె ప్రేమ కన్నా ఆస్థికి ప్రాధాన్యత ఇచ్చాడు. మేమిద్దం కలిసి చదువుకున్నాం. కలిసి అనేక చోట్ల పని చేసాం. చివరికి గ్రేసీ షాపులో చేరాం. అప్పటికి ఆమె భర్తకి విడాకులు ఇచ్చేసింది. ఇచ్చిన సంగతి మాకు తెలియదు. ఇద్దర్నీ ఇంటర్వ్యూ చేసి ప్రశ్నలతో బెదరగొట్టి, ఉద్యోగం ఇవ్వటం అసంభవమనే భావన కలిగించి, చివరికి ఇద్దరికీ ఉద్యోగం ఇచ్చింది. మనసులో ఏం పెట్టుకుందో, నాకన్నా గోవింద్‌కి మూడు వందలు జీతం అధికంగా ఇచ్చేది. నిజానికి గోవింద్‌కన్నా నేనే ఎక్కువ కష్టపడేవాడిని. గోవింద్‌కి తేలిక పనులు చెబుతున్నట్లు అనిపించేది. అయినా నేను పట్టించుకోలేదు. ఆమె షాపు – ఆవిడిష్టం! అనుకుని ఊరుకునేవాడ్ని. క్రమంగా గ్రేసీ అతనితో చనువు పెంచుకోవటం, ఇంటికి పిలవటం, కొత్త బట్టలు కొనివ్వటం లాంటివి సాగించింది. ఆమె అంతరంగం మెల్లగా అవగతమయింది.

గోవింద్‌తో నేరుగా తనే పెళ్లి విషయం మాట్లాడింది. అది ప్రేమకాదు. కానీ అలా అనిపించేట్లు ప్రవర్తించింది. గోవింద్‌కి నాలాగే రెక్కలే ఆధారం. అందువల్ల వెంటనే వప్పుకున్నాడు. అయితే గ్రేసీ కొన్ని షరతులు విధించింది. అవన్నీ వ్యాపారానికి సంబంధించినవే. ప్రధానంగా వ్యాపారం మీద ఆమె సార్వభౌమాధికారంలో ఎలాంటి మార్పూ ఉండదు. జీవిత భాగస్వామి తప్ప మరిదేనికీ స్వామికాదు. యథాతథస్థితి కొనసాగుతుంది. గోవిందు ఒక్కదానికి తప్ప అన్నింటికీ వప్పుకున్నాడు. అది తాను మతం మారటం!

గ్రేసీ ఆ విషయంలో రాజీ పడింది.

మతం విషయంలో ఆమెకీ పెద్దచాదస్తం ఉన్నట్టు లేదు. ఇద్దరి పెళ్ళీ రిజిస్ట్రార్ ఆఫీసులో జరిగింది. నేను సాక్షి సంతకం చేసాను.

నా పరధ్యానం నుంచి బయటపడేలా గ్రేసీ 'కీచు'మని అరిచింది. నేను ఉలిక్కిపడి ఆమెకేసి చూసాను. అలా అరవటం ఆమెకు అలవాటే!

"వాట్ మాన్! కళ్లు తెరుచుకునే నిద్రపోతున్నావా? ఎన్నిసార్లు పిలవాలి?"

"సారీ గ్రేసీ..."

"వాట్?!"

"సారీ మేడమ్!"

"యస్! షాపులో జాగ్రత్తగా మాట్లాడు. హేవ్ మానర్స్..."

"ఓ.కే. మేడమ్!"

"అదేమిటి?"

అటు చూసాను. కొత్త గొడుగు!

"గొడుగు..."

"తెలుస్తూనే ఉంది... ఎవరిది?"

బుర్రగోక్కున్నాను. ఎవరో కస్టమరు మర్చి

కేఆర్టీ

పోయుంటాడు.

"అంతలా గోక్కోకు... ఉన్న నాలుగు ఈక లూ రాలిపోతాయ్..." వెంటనే చెయ్యిదించే సాను.

"చివరగా బ్రెడ్ కోసం ముసలాయన వచ్చా డు కదా?"

"యస్ మేడమ్! అతనిదే అనుకుంటాను..."

"ఊ... నీకు నేను చెప్పేదాకా ఏదీ గుర్తు రాదు. యూస్‌లెస్ ఫెలో" అంతలో బయట ఉరిమింది. ఆకాశం వైపు తొంగి చూసాను. దట్టంగా మబ్బులు పట్టి, చల్లగాలి మొదల యింది. చూస్తూండగానే పెద్ద పెద్ద చినుకులతో వాన పడసాగింది.

నేను ఆశ్చర్యం నుంచి తేరుకునేలోగానే, వానలోంచి పుట్టుకొచ్చినట్లు ఓ ముసలాయన పాతగొడుగులో ఊగిపోతూ కొట్లోకి వచ్చాడు. గ్రేసీ ముసలాడికేసి వీధి కుక్కని చూసినట్లు చీద రింపుగా చూసింది.

ముసలాయన అదేమీ పట్టించుకోకుండా నేరుగా కొత్త గొడుగు వైపు వెళ్లి, దాన్ని చేతిలోకి తీసుకున్నాడు.

గ్రేసీకి ఆ ముసలాడు ఎవరో, ఎందుకొచ్చా డో అర్థమైపోయింది. సీరియస్‌గా మొహం పె ట్టి, ఎప్పుడు వెళ్లిపోతాడా అన్నట్లు అసహనంగా చూస్తూ నిలబడింది.

ముసలాడు తన పాత గొడుగు మడిచి, నీళ్లు బయటకి పోయేలా గుమ్మం అవతల ఆనిం చాడు. అంతవరకూ అదృష్టవంతుడే! లేకపోతే గ్రేసీ తిట్లవర్షంలో తడిసిపోయేవాడు. గ్రేసీ మూ డ్‌ని గ్రహించిన వాడిలా ఆమెకేసి వెన్ను పెట్టి, నాకేసి నవ్వుతూ చూసాడు.

నేను నవ్వటానికి ప్రయత్నించాను.

"ఈ గొడుగు నాదే... ఇందాక హడావిడిలో మర్చిపోయాను. ఇంటికి వెళ్లాక గుర్తొచ్చింది... నిన్ననే కొన్నా... బావుందా?" గొడుగు అటూ యిటూ తిప్పుతూ అడిగాడు.

తలాడించాను 'బావుం'దన్నట్టు.

ముసలాడు అంతటితో వదల్లేదు. రుతువు ల గురించి, కాలంలో మార్పుల గురించి, అతి వృష్టి అనావృష్టిల గురించి, ఇలా ఎన్నెన్నో విష యాలు ధారాళంగా చెప్పాడు.

అదంతా వానజోరు తగ్గేదాకా కాలక్షేపాని కని తెలుస్తూనే ఉంది. గ్రేసీ చెవిటిదానిలా, మూ గదానిలా గంభీరంగా వానకేసి చూస్తూండిపో యింది. ఆమె మనసు భర్త గురించి ఆలోచిస్తోం దేమో. సరుకులు ఆర్డరిచ్చి రావటానికి గోవింద్ పెద్ద బజారుకెళ్లాడు. వానలో చిక్కుకు పోయాడే మోనన్న తలపుల్లో ఉన్నట్లుంది.

ఆమె ఆలోచనల్లో ఉండగానే "మేడమ్" అని పిలిచాను. ఉలిక్కిపడి చూసింది.

ముసలాడు కనిపించక "వెళ్లాడా?" అనడి గింది.

"ఆ..." అన్నాను.

"షట్టర్లు వేసెయ్యి... వాన తగ్గినట్లుంది..." అంది బయటికి నడుస్తూ. ఆమె ఇల్లు వెనక బజారే. మా ఇల్లు రెండు ఫర్లాంగుల అవతల ఉంది.

షట్టర్లుమూస్తు ఆశ్చర్యంగా చూస్తూండిపో యాను.

"ఏమిటి - ఎందుకలా చూస్తున్నావ్" అని ముందుకొచ్చింది. అక్కడ నేలమీదకి ఒరిగిపో యిన ముసలాడి పాత గొడుగు...